**రూ.3175 కోట్లతో**

## జడ్చర్ల టూ గుడెబల్లూర్ ఫోర్ లైన్

జడ్చర్ల నుండి గుడెబల్లూర్ వరకు
3175 కోట్లతో ఫోర్ లైన్‌ల రహదారికి ఆమోదం

కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు

మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



2





www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

సోమవారం | 16 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08


# చేయి తడపందే
# ఫైల్ కదలదు

## ప్రతి పనికి ఓ రేట్ ఫిక్స్

ఆరు నెలల్లో రూ. కోటి అక్రమ సంపాదన !

కమిషనర్ మధుసూదన్ రెడ్డిపై అవినీతి మరక...!

మున్సిపాలిటీలో పెచ్చరిల్లుతున్న అవినీతి

చెత్త నుంచి నిర్మాణాల వరకు దేన్నీ వదలని కమిషనర్ మధుసూదన్

అవినీతి దందాలో ఇంద్రేశం మున్సిపాలిటీ

ఆదాయానికి మించిన ఆస్తుల గుర్తింపు?

ఇంద్రేశం మున్సిపాలిటీలో కలకలం సృష్టించిన మధుసూదన్ రెడ్డి అవినీతి





**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** ఇంద్రేశం మున్సిపల్ కార్యాలయానికి వరుసగా అవినీతి మరకలు అంటుతూనే ఉన్నాయి. 2025లో ఆరు నెలలపాటు ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా విధులు చేపట్టిన పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఇంటి నిర్మాణాల కోసం వచ్చిన ..మిగతా 2లో

# గర్భగుడిలో నీడ నిచ్చలత

టూరిజం పాయింట్‌గా
ఛాయా సోమేశ్వరాలయం

సాంస్కృతిక సంపదకు ప్రతీకలు

స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** పచ్చల, ఛాయా సోమేశ్వరా లయాన్ని టూరిజం పాయింట్ గా చేయాలనేది నా లక్ష్యం అని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ పట్టణంలోని చారిత్రాత్మక పానగల్ పచ్చల సోమేశ్వరాలయం, ఛాయా సోమేశ్వరాలయాలలో ప్రత్యేక ..మిగతా 2లో

# అంగరంగ వైభవంగా
# గుట్ట బ్రహ్మోత్సవాలు

18 నుంచి 28 వరకు ఉత్సవాలు.. భక్తులకు సకల వసతులు

శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి భవాని శంకర్

**యాదగిరిగుట్ట, అక్షిత ప్రతినిధి :** యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి భవాని శంకర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన కార్యాలయంలో ..మిగతా 2లో



## రూ.3175 కోట్లతో జడ్చర్ల టూ గుడెబల్లూర్ ఫోర్ లైన్

**జడ్చర్ల నుండి గుడెబల్లూర్ వరకు 3175 కోట్లతో ఫోర్ లైన్‌ల రహదారికి ఆమోదం**

**కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు**

**మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**



**మక్తల్, అక్షిత ప్రతినిధి :** జడ్చర్ల నుండి గుడెబల్లూర్ వరకు 3175 కోట్లతో ఫోర్ లైన్ ల రహదారికి ఆమోదం తెలిపినందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. 3175 కోట్లతో జడ్చర్ల నుండి గుడేబల్లూర్ ఫోర్ లైన్ రహదారికి ఆమోదం తెలపడం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు. ప్రతి పక్షాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 60 -70 సార్లు ఢిల్లీకి వెళ్లడం వలన ఫలితం ఏంటని విమర్శించారు.70 సార్లు తిరిగిన ఫలితమే కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మంజూరు చేసిన ఫోర్ లైన్ రహదారి అని ఈ ఏడాది ఏప్రిల్ నుండి రోడ్డు పనులు ప్రారంభం కావడం శుభ పరిణామమని ఆయన అన్నారు.నా 5 శాఖలకు సంబంధించి నేను కూడా చాలా సార్లు కేంద్ర మంత్రులను కలవడం జరిగింది.కాబట్టే పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. రాష్ట్రంలో చాలా రోడ్లకు ప్రతిపాద నలు వచ్చాయి అయినా మనకే మంజూరు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా జడ్చర్ల, మహబూబ్ నగర్, దేవరకద్ర, మక్తల్ నియోజక వర్గ ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వానికి,రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

## గర్భగుడిలో నీడ నిచ్చలత



**మొదటి పేజీ తరువాయి...**

పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయాలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. 11-12వ శతాబ్దాలకు చెందిన ఈ దేవాలయాల్లో కనిపించే అద్భుత శిల్పకళ దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించే స్థాయిలో ఉందన్నారు.

ప్రత్యేకంగా ఛాయా సోమేశ్వరాలయం గర్భగుడిలో ఎప్పుడూ ఒకే విధంగా నీడ నిచ్చలంగా ఉండటం విశేషమని, ఇది శిల్పకారుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు.

ఛాయా సోమేశ్వరాలయం గురించి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం జరిగిందని, ఇక్కడకి సుమారు నాలుగు లక్షల మంది పర్యాటకులు వస్తూ ఉంటారని, వారి సౌకర్యాల కోసం ఆలయాలను అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నామని అన్నారు.

ఈ చారిత్రక ఆలయాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి యునెస్కో గుర్తింపు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మేయర్ ఎన్నిక అనంతరం పట్టణ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందిస్తామని తెలిపారు. రానున్న నాలుగు మాసాలలో చందనపల్లి డంపింగ్ యార్డ్ తీసేసి వేరే చోటు తీసుకెళ్తామని, నల్లగొండ పట్టణాన్ని గ్రీన్ సిటీగా చేస్తామని, పట్టణం చుట్టూ వెదురు చెట్లను నాటుతామని పట్టణాన్ని సుందరీకరణ చేయడమే తన లక్ష్యం అని అన్నారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం, ఆలయ ఈవో రాపోలు బాలకృష్ణ ఉన్నారు .

# చేయి తడపందే ఫైల్ కదలదు

**మొదటి పేజీ తరువాయి...**



బిల్డర్ల నుంచి పెద్ద మొత్తంలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాల యజమాన్యుల నుండి ఆరు నెలల్లో సుమారుగా రూ.కోటి అక్రమంగా వసూలు చేశారని బిల్డర్లు నేరుగా అక్షిత దినపత్రిక ప్రతినిధికి తెలిపారు. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లుగా ఉంది ఇంద్రేశం మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పనితీరు.ఇంద్రేశంలో మున్సిపాలిటీలో గతంలో విధులు నిర్వహించిన కమిషనర్ మధుసూదన్ రెడ్డి వసూలి వ్యవహారం పరాకాష్టగా నిలిచింది. ఇంద్రేశం మున్సిపాలిటీలో అవినీతి పెచ్చుమీరిపోతోంది.ప్రజా ప్రతినిధులు తోడైతే అది మరింత రాజ్యమేలుతోంది.

ఓ మాజీ ప్రజా ప్రతినిధి అండదండలతో మున్సిపాలిటీ మునిగి తేలుతోంది 'కో' అంటే కోటి రూపాయలు వసూలు కావాలన్న లక్ష్యంతో నేతలు అడుగులు వేస్తున్నారు.ఓ ప్రజా ప్రతినిధి పేరుతో అధికారులు సైతం సొమ్ములు పోగేసుకుంటున్నారు.దొరికితే దొంగలు..లేదంటే దొరల్లా చెలరేగిపోతున్నారు.పన్ను తగ్గించాలన్నా..పన్ను వేయాలన్న చేతులు తడపాల్సిందే.భవన నిర్మాణాలకు ప్లాన్‌లు మంజూరు చేయాలన్నా కాసులు కురిపించాల్సిందే.ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆరితేరిపోయారు.పారిశుధ్య నిర్వహణలోనూ లక్షలాది రూపాయలు పోగేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో కనిపించని పారిశుధ్య నిర్వహణకు అత్యధిక బిల్లులు వసూలు చేసుకున్నారు. ప్రజా ప్రతినిధులు తోడైతే మున్సిపల్ అధికారులు అవినీతికి అంతే లేకపోతోంది. నేతల అండదండలతో మున్సిపాలిటీని దోచేస్తున్నారు.కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆస్తుల చిట్టా చూస్తే దిమ్మ దిరిగిపోతోంది. తనిఖీలు



చేస్తేనే అవినీతి అధికారులు అడ్డంగా దొరుకుతున్నారు. లేదంటే దొరల్లా చలామణి అవుతున్నారు.

**అవినీతి భరించలేక...**

ఇంద్రేశం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ రెడ్డి కొద్ది నెలల్లోనే భారీగా డబ్బులు వసూలు చేశారని విమర్శలు ఉన్నాయి.అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఓ మాజీ ప్రజా ప్రతినిధిని అడ్డం పెట్టుకుని అధికారులు దందా సాగిస్తున్నారు.దీంతో రియల్టర్లు నిర్మాణాలు చేయడం తగ్గించేశారు. ఇంద్రేశం నుంచి పేరు మోసిన బిల్డర్లంతా హైదరాబాద్‌లోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. కొన్ని నెలలు ఓపిక పట్టిన తర్వాత నిర్మాణాలు ప్రారంభిద్దామన్న పరిస్థితికి బిల్డర్లు వచ్చేశారంటే దందా ఏ స్థాయిలో జరుగుతోంది అర్థమవుతోంది. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఇంద్రేశం మున్సిపాలిటీని. తయారు చేశారు.

**సర్వీసులో ఎక్కువగా విధులు సంగారెడ్డి జిల్లాలోనే**

ఇదిలా ఉండగా... మధుసూదన్ రెడ్డి తన సర్వీసులో ఎక్కువగా పటాన్‌చెరు నియోజకవర్గంలోనే విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. తొలుత పటాన్‌చెరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన మధుసూదన్ రెడ్డి,అమీన్‌పూర్ లో పంచాయతీ కార్యదర్శిగా, బొల్లారంలో రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వహించారు.

ఎక్కువగా పటాన్‌చెరు నియోజకవర్గంలో పని చేశారు. ప్రతి పనికో రేటు ఫిక్స్ చేసి మరి అమ్యామ్యాలు వసూలు చేశారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. లేకపోతే కార్యాలయల చుట్టూ కాళ్లరిగేలా తిప్పుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.రెవెన్యూలో పన్నుల దగ్గర నుంచి టౌన్ ప్లానింగ్ లో ఇంటి నిర్మాణానికి ఇచ్చే అనుమతుల వరకు అడుగడుగునా అవినీతి దందా సాగించారు.

**అడిగినంత ఇవ్వకుంటే.. తిప్పలే...**

ఇంద్రేశం మున్సిపాలిటీలో అభివృద్ధి మాటేమోగానీ అవినీతిలో మాత్రం ముందంజలో ఉందని చెప్పాలి.టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి ఎక్కువగా ఉందన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఎవరైనా ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే లేని రూల్స్ చెప్పేస్తారు.అన్నీ చలానాలు, జరిమానాలు కట్టించాకా అసలు సినిమా చూపిస్తారు.ఏదోక చిన్న కొరివి పెట్టి నిర్మాణానికి అనుమతి ఆపేస్తారు.ఆ తర్వాత బేరం కుదిరితే అనుమతులు వచ్చేస్తాయి.ఒకటి కాదు. రెండు కాదు. దాదాపుగా ఇంటి నిర్మాణాలకు అనుమతుల విషయంలో టౌన్ ప్లానింగ్ అక్రమాలకు అడ్డు లేకుండా పోయిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.అక్రమ నిర్మాణాలంటూ హెచ్చరికలు, ఆపై బేరాసారాలతో టౌన్ ప్లానింగ్ అంతా ఓ ప్లానింగ్ ప్రకారం అక్రమాలకు పాల్పడుతుందన్న విమర్శలు ఉన్నాయి.ఇంటి పన్ను మార్పులు,చేర్పులు ఖాళీ స్థలాలకు పన్ను విధింపులో సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు.అదేవిధంగా అసెస్మెంట్ విషయంలో భారీ బకాయిదారుల నుంచి ముడుపులు తీసుకుని,వారికి మేలు చేసేందుకు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నట్లు సమాచారం ఉంది. కమిషనర్ మధుసూదన్ రెడ్డిపై మరో కథనంతో త్వరలో మీ ముందుకు అక్షిత దినపత్రిక...

# అంగరంగ వైభవంగా గుట్ట బ్రహ్మోత్సవాలు

**మొదటి పేజీ తరువాయి...**

ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈనెల 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక రాష్ట్రాలలో స్వామివారి బ్రహ్మోత్సవాల గురించి పెద్ద ఎత్తున ప్రచార నిర్వహిస్తున్నామని అన్నారు కరపత్రాలు పోస్టర్లు ఆర్చీల ద్వారా ఇతర ప్రకటన ద్వారా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున ప్రచార నిర్వహిస్తున్నామని తెలిపారు వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలైన స్వామివారి ఎదుర్కొల్లు ఈనెల 24వ తేదీన జరగనున్నాయని తెలిపారు అదే విధంగా 25వ తేదీన స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం 26వ తేదీన స్వామివారి దివ్య విమాన రథోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలైన స్వామివారి కల్యాణ మహోత్సవం స్వామి వారి రథోత్సవ కార్యక్రమాలకు భక్తులు భారీ ఎత్తున



తరలివచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు బ్రహ్మోత్సవాలకు వచ్చే విఐపి లు వీఐపీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు వీఐపీలతో పాటు సామాన్య భక్తులకు స్థానికులకు స్వామివారిని దర్శించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఇక్కడికి వచ్చే భక్తులకు స్వామివారి పులిహోర లడ్డు ప్రసాదాలను సరిపోయే విధంగా భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు బ్రహ్మోత్సవాల ఏర్పాటల్లో భాగంగా పారిశుధ్యం ఇతరత్న అన్ని కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు లైటింగ్ సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాలలో పెద్ద ఎత్తున ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు దూరంగా ఉండే భక్తులు సైతం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని దగ్గరగా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులు స్థానికులు సహకరించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో వంశపారంపర్య ధర్మకర్త భాస్కరరాయణి నరసింహమూర్తి, డిఇఓ దోర్భలభాస్కర్ శర్మ, ఏఈఓ రఘు బాబు ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, బట్టర్ సురేంద్ర చార్యులుతో పాటు ఆలయ అధికారులు అర్చకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా చెంచు జాతర

## వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం

### నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధిలోని అప్పాపూర్ నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచుల ఆరాధ్యదైవమైన భౌరపూర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం మహాశివరాత్రి పర్వదినాన కనుల పండువగా జరిగింది. ఈ కల్యాణోత్సవానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు.

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని లింగాల మండలంలోని నల్లమల్ల కీకారణ్యంలో నెలకొని ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి పురాతన ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహించుకోవడం చెంచుల సనాతన సంప్రదాయం ప్రకారం నిర్వహించారు రాష్ట్రంలోని నలుమూలల నుంచి చెంచులు భారీగా తరలి వచ్చారు. వారి సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం చెంచు పూజారులు వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పెళ్లి మండపం లోకి విగ్రహాలను తీసుకొచ్చారు.

ఎమ్మెల్యే దంపతులు పెండ్లి కొడుకు తరపున చెంచు పెద్దలు పాల్గొని ఎదుర్కోళ్లు నిర్వహించారు. చెంచులు సంప్రదాయబద్ధంగా తప్పెట్లు తదితర మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణ కట్టపై కల్యాణం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను,



భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాతరలో సిబ్బందికి సలహాలు సూచనలను కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యా య్యారని, అందుకని అనుకున్నాంగానే ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ..., చెంచుల సంప్రదాయ పద్ధతిలో జాతర నిర్వహించడం అభినందనీయమని, సమ్మక్క సారక్క జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జాతరను విజయవంతం చేసిందని, అదే తరహాలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల టిటిపి ప్రాంతంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి జాతరను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందని ఎంపీ సందర్భంగా కొనియాడారు. చెంచుల జీవన ఆర్థిక స్థితిగతులు పంపించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ సందర్భంగా తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉంటూ ఆ పరమేశ్వరుని అనుగ్రహం ఉండాలని, ఇక్కడ జరిగే కల్యాణ మహోత్సవంలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. చెంచులు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వమని, చెంచు ప్రజల జీవన నైపుణ్యాలను ప్రతిబింబించేలా జాతర నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరత లేకుండా నిధులను మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిధుల మంజూరుతో చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నల్లమల్ల ముద్దుబిడ్డ మన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో నల్లమల్ల అభివృద్ధికి నిధుల మంజూరు తో పాటు ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, ఈ ప్రభుత్వాన్ని చల్లగా చూడాలని, రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్లను మొక్కుకున్నట్లు, ఎమ్మెల్యే తెలిపారు.

అంతకు ముందు అదనపు కలెక్టర్ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకోగా చెంచు పూజారులు స్వామి వారి శేష వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అప్పాపూర్ పెంట సర్పంచ్ నిమ్మల శివమ్మ. అడిషనల్ కలెక్టర్ అమరేందర్ . డిటిడిఓ ఫిరంగి. లింగాల తాసిల్దార్ బి వెంకటేష్. జిల్లా వైద్య అధికారి రవి నాయక్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఎంపీడీవో చంద్రశేఖర్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్. శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యు ఓ రాజేశ్వరి. అదనపు జిల్లా వైద్య అధికారుల సురేష్ బాబు . లింగాల వైద్య అధికారి ప్రశాంత్. పంచాయతీ కార్యదర్శులు . ఫైర్ అధికారులు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ట్రైబల్ డెవలప్మెంట్ అధికారులు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నందుపల్లి గ్రామంలో శివరాత్రి పర్వదినాన

# రుద్రాభిషేకం సర్పంచ్ దేశపగా నరసింహ



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో సర్పంచ్ దేశపాగ నరసింహా మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో.. సంతోషంగా ఉండాలని మహాశివరాత్రి పర్వదినాన శివునికి రుద్రాభిషేకం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు కుటుంబ సభ్యులు వార్డు సభ్యులు గ్రామంలో ఉన్న పెద్దలు యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని మహాశివుని ఆశీర్వాదం పొందడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలియజేయడం జరిగింది.

## సేవాలాల్ జయంతి, మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న మియాపూర్ కాంగ్రెస్ నాయకులు..





**మియాపూర్ అక్షిత ప్రతినిధి..** ఆదివారం రోజున బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాల సందర్భంగా మియాపూర్ ఎం ఏ నగర్ సేవాలాల్ అసోసియేషన్ మియాపూర్, నడిగడ్డ తండా సేవాలాల్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తమ బృందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ సేవా తత్వం, సమానత్వ భావన, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకుంటూ, సమాజ అభ్యున్నతి దిశగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలకు ఆహ్వానించి గౌరవించిన సేవాలాల్ అసోసియేషన్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పవిత్రమైన మహాశివరాత్రి సందర్భంగా మియాపూర్, జేపీ నగర్ ల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేశ్వరుడు పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మహా శివరాత్రి ఆధ్యాత్మిక చైతన్యానికి, నియమ నిష్ఠలకు, ధార్మిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, సమాజంలో ఐక్యత, సౌహార్దత, సేవాభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నాయకులు వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, రవి కుమార్, రవీందర్ రెడ్డి, వంశీ, ప్రవీణ్, సాయి నిఖిల్, రత్నాచారి, నాగసాయి, లాలయ్య ,తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకున్న మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామం హజరత్ సయ్యదిన జహంగీర్ పీర్ రమతుల్లాహ్ అలై. హజరత్ సయ్యదిన బురానుద్దీన్ రహమతుల్లా అలై . దర్గా ను కుటుంబ సభ్యులతో దర్శించుకోవడం జరిగింది. షేక్ హాజీ బాబా మాట్లాడుతూ. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన అతి పవిత్రమైన జహంగీర్ పీర్ దర్గాను కుటుంబ సమేతంగా దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జహంగీర్ పీర్ దర్గా లో కోరిన కోరికలు నెరవేరుతాయని దర్గాలో మొక్కులు చెల్లించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. మహమ్మద్ ఇర్ఫాన్. షేక్ సాజిద్. సయ్యద్ అక్తర్ . షేక్ సుల్తాన్ మొహియుద్దీన్. మొహమ్మద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## భైంసా మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ ఎన్నికలపై

# రాజకీయ డెడ్‌లాక్‌కు ముగింపు

**పవర్ షేరింగ్ ఫార్ములాతో కొత్త సమీకరణాలు ?**

**కోకర్ టీమ్ కీలక ప్రకటన**







**నిర్మల్ జిల్లా అక్షిత బ్యూరో:** భైంసా మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ ఎన్నికలపై నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించకపోవడం, స్వతంత్ర అభ్యర్థులు “కింగ్ మేకర్”లుగా ఎదగడం వల్ల పట్టణ రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రేపు జరగనున్న చైర్‌పర్సన్ ఎన్నికలకు ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. కోకర్ టీమ్ పవర్ షేరింగ్ ఫార్ములా స్వతంత్ర అభ్యర్థుల కోకర్ టీమ్ అధ్యక్షుడు ఇద్రీస్ బేగ్ తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చైర్‌పర్సన్ ఎన్నికల కోసం పరస్పర చర్చల అనంతరం ఒక పవర్ షేరింగ్ ఫార్ములాను ఖరారు చేసినట్లు తెలిపారు. ఆ ఫార్ములా ప్రకారం తొలి రెండు సంవత్సరాలు చైర్‌పర్సన్ పదవి కోకర్ టీమ్ వశంలో ఉండగా, అనంతరం మిగతా కాలానికి మిత్రపక్ష పార్టీ అభ్యర్థిని చైర్‌పర్సన్‌గా ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు.




చైర్‌పర్సన్ అధికారిక ఎన్నికకు ముందు మద్దతు ఇస్తున్న మిత్రపక్ష పార్టీకి చెందిన కౌన్సిలర్లు ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించి ఈ ఫార్ములాకు మద్దతు తెలుపుతారని, ప్రజలలో ఎలాంటి అపోహలు లేకుండా స్పష్టత ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**ప్రజల నమ్మకమే ప్రధాన లక్ష్యం**

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని ఇద్రీస్ బేగ్ అన్నారు. మున్సిపల్ పరిపాలనలో స్థిరత్వం ఉండాలని, అభివృద్ధి కార్యక్రమాలు అంతరాయం లేకుండా కొనసాగాలని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ ముస్లిం చైర్‌పర్సన్ ఎన్నికను నిర్ధారిస్తామని స్పష్టం చేశారు.

రేపు జరగనున్న చైర్‌పర్సన్ ఎన్నికల నేపథ్యంలో ఇద్రీస్ బేగ్ నిర్వహించిన ఈ పత్రికా సమావేశం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. భైంసా మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పదవిని ఏ పార్టీ లేదా వర్గం దక్కించుకుంటుందో అన్నది ఆసక్తికరంగా మారింది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ ఫార్ములా ప్రకటనతో రాజకీయ అనిశ్చితి కొంతవరకు తగ్గే అవకాశమున్నా, తుది నిర్ణయం రేపటి ఎన్నికల ఫలితాల అనంతరం స్పష్టమవుతుంది.

## ఘనంగా ఆదిత్య స్కూల్ రెండవ వార్షికోత్సవం

**విద్యార్థులను చదువుతో పాటు క్రీడలలో భాగస్వామ్యం చేయాలి**

**స్కూల్ కరస్పాండెంట్ కొండపల్లి హైందవి**





**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ నందు మహా శివరాత్రి సందర్భంగా ఆదిత్య స్కూల్ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జబీనా మరియు ఓరుగంటి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ పిల్లలలో నైపుణ్య అవగాహన, ఆటలు ,పాటల వలన విద్యార్థుల మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని అలాగే విద్యార్థులలో ఆరోగ్యకరమైన వాతావరణం కలిగి ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో పిల్లలు చదువు పట్ల బాగా ఆసక్తి చూపిస్తూ ఉండాలి అదేవిధంగా ఈ స్కూల్ లో ఏ ఐ కి అనుగుణంగా పాఠాలు బోధించడం పిల్లల భవిష్యత్ కి ఎంత అవసరమని అని ఆదిత్య స్కూల్ యాజమాన్యాన్ని కొనియాడారు.. ఈ కార్యక్రమంలోఅతిథులు డాక్టర్ జబీనా తిరిపిశెట్టి సుశీల , ఓరుగంటి శ్రీనివాసరావు, అరుణ, ఉపాధ్యాయులు గూడూరు అంజనీ సన, యాస్మిన్, అంజూం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు..





**మేడ్చల్, అక్షిత బ్యూరో:** ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు. దుందిగల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో తాండ1,దుందిగల్ తాండా టూ,గాగిల్లాపూర్ తాండలలో ఘనంగా భోగ్ బండర్ కార్యక్రమం నిర్వహించారు,ఆలయ పూజారులు శ్రీ శంకర్ భావాలాల్ మహారాజ్ వెంకటేష్ మహారాజ్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ కుమారుడు జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్,శంబిపూర్ కృష్ణ దుందిగల్ పోలీస్ స్టేషన్ సీఐ సతీష్, ఎస్సైలు లు రంజిత్ రెడ్డి రామ్ మోహన్ రెడ్డి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి రవీందర్ నాయక్ ప్రవీణ్ నాయక్ హనుమంతు నాయక్ శివా నాయక్ శ్రీశైలం యాదవ్ మల్లేష్ యాదవ్ దశరథ్ నాయక్ నగేష్ అశోక్ కుమార్ వినయ్ ధనరాజ్ విజయ్ మదన్ తదితరులు పాల్గొన్నారు..

## శివాలయాలు కిట కిట

**శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పూజలు**



**తిరుమలగిరి(సాగర్), అక్షిత న్యూస్:** మండలకేంద్రంలోని పాటిమీద వెలిసిన పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళి దాచార్యులుఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పూజలో పాల్గొన్న భక్తులకు పూజ అనంతరం శాగం తిరుపతిరెడ్డి- మంగమ్మ దంపతులు, ఒంటెద్దు జగన్మోహన్ రెడ్డి- సోమమ్మ దంపతులు, వెన్నపూసల శ్రీనివాస్ రెడ్డి, పుష్పలత దంపతులు తీర్థ ప్రసాదాల అందజేశారు. స్వామివారి ప్రత్యేక పూజలో సర్పంచ్ పగడాల పున్నమ్మ,సైదులు యాదవ్, కమిటీ డైరెక్టర్ శాగం మంగమ్మ లింగారెడ్డి, దేవస్థాన కమిటీ మెంబర్ నల్లబోతు సైదయ్య, వెంకటమ్మ దంపతులు, గాలి సైదిరెడ్డి మంగమ్మ దంపతులు, శాగం పద్మ వెంకట్ రెడ్డి, శాగం సైదిరెడ్డి నాగమణి, పసుపులేటి కృష్ణ జ్యోతి దంపతులు, ఎల్లబోయిన అంజయ్య, అనిత దంపతులు,మండల జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు నంది బిక్షం,చవ్వ సుజ్ఞాని, కరుముల సునీత, మహేశ్వరం పాపమ్మ,రాచమల్ల ఆంజనేయులు దంపతులు, ప్రశాంత్, సురేష్, కోమల్ల సైదులు,తిరుమలగిరి గ్రామ యువతపాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు

**విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలి**

**ఘనంగా న్యూ సాంగ్ స్కూల్ వార్షికోత్సవం**

**ముఖ్య అతిథిగా డిఈఓ రాజేశ్వరరావు**










**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలోని న్యూ సాంగ్ స్కూల్ లో 22వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి 18 గ్రామాల నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురుప్రముఖులుహాజరయ్యారు.ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు హాజరై విద్య ప్రాముఖ్యతపై ప్రసంగించారు.చదువుతో పాటు బాధ్యతలు తెలుసుకోండి అని విద్యార్థులకు సూచించారు.

సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు (విశ్వశాంతి స్కూల్ ) పసుపులేటి నాగేశ్వరరావు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోనే పిల్లల భవిష్యత్తు సురక్షితమని అన్నారు. విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమాత డా. సత్య సాయి, న్యాయవాది నాగ పుష్పావతి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

పాఠశాల అధ్యక్షుడు జైదీప్ ముఖర్జీ, ప్రిన్సిపాల్ సిల్వియా , కారస్పాండెంట్ డా. ముఖర్జీ విక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# లక్ష్మాపురం శ్రీరామాలయ నిర్మాణం పునః ప్రారంభం

**శ్రీరాముడు అందరికీ దేవుడు ఆలయం మనందరి సొత్తు**

**రెండు కులాల మధ్య విభేదాలకు శాంతియుత పరిష్కారం**

**గ్రామ పెద్దల జోక్యం పరస్పర చర్చలతో సమస్యలకు ముగింపు**

**మహా కుంభాభిషేకాన్ని ఘనంగా నిర్వహించాలని ఆకాంక్ష**

**గ్రామ సర్పంచ్ గుగులోత్ రవీందర్ నాయక్**



**నాగారం అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిలిచిపోయిన శ్రీరామాలయ నిర్మాణాన్ని పునః ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గుగులోత్ రవీందర్ నాయక్. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగపూరితంగా మాట్లాడుతూ ఈరోజు మన లక్ష్మాపురం గ్రామానికి చారిత్రాత్మకమైన రోజు, కొన్ని నెలలుగా మన గ్రామ అభిమానం, మన భక్తి, మన ఐక్యతకు ప్రతీకగా నిలవాల్సిన శ్రీ రామాలయం నిర్మాణం వివిధ కారణాలతో గత కొన్ని నెలలుగా నిలిచిపోయింది అని అన్నారు. ఆగిపోయింది ఆలయ నిర్మాణం మాత్రమే కాదని కొంత వరకు మన మనసులు కూడా దూరమయ్యాయని తెలిపారు. కానీ ఈరోజు మనం అందరం ఒకే వేదికపై, ఒకే సంకల్పంతో, ఒకే భక్తితో మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందదాయకం అని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో ఆ రెండు కులాల మధ్య వచ్చిన అపార్థాలు, చిన్న చిన్న విభేదాలు పెద్ద సమస్యలుగా మారి ఆలయ నిర్మాణం నిలిచిపోయే పరిస్థితి వచ్చిందని తన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పెద్దల జోక్యం, గ్రామ శ్రేయస్సు కోరే మనసులు, పరస్పర చర్చలు ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం చూపించాయని తెలిపారు. ఇది మన గ్రామ ఐక్యతకు నిదర్శనం అని, కులాలు వేరు కావచ్చు, ఆలోచనలు వేరు కావచ్చు, కానీ గ్రామం మాత్రం ఒక్కటే అని, శ్రీరాముడు అందరికీ దేవుడు, ఆయన ఆలయం కూడా గ్రామ ప్రజలందరి సొత్తే అని స్పష్టం చేశారు. రూ. 80 లక్షల వ్యయంతో నిర్మించబోయే ఈ మహత్తర ఆలయం కేవలం గుడి మాత్రమే కాదని, ఇది గ్రామ భవిష్యత్తుకు దారి చూపే ఆధ్యాత్మిక కేంద్రం అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య పాల్గొని శ్రీరాముల వారికి కొబ్బరికాయ కొట్టి, భక్తులను గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మన గ్రామం అభివృద్ధి చెందాలంటే ముందుగా మనసులు కలవాలని, ఈరోజు మనం అదే చేశామని సంతోషం వ్యక్తం చేశారు. ఇకపై గ్రామ ప్రజలంతా ఎలాంటి విభేదాలకు తావు లేకుండా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి పనులు, ఆలయ నిర్మాణం, సామాజిక కార్యక్రమాలు అన్నీ అందరి సహకారంతోనే విజయవంతం అవుతాయని స్పష్టం చేశారు. ఎవరి మనస్సులోనైనా బాధ ఉంటే చర్చల ద్వారా పరిష్కారం పరిష్కరించుకుందామని, మన గ్రామం శాంతి, సౌభ్రాతృత్వానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మన లక్ష్మాపురం గ్రామం పై శ్రీ రాముడి కృప ఎల్లప్పుడూ ఉండాలని, లక్ష్మాపురం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఈ ఆలయ నిర్మాణం త్వరి తగతిన పూర్తి చేసి మహా కుంభాభిషేకాన్ని ఘనంగా నిర్వహించే రోజు త్వరలోనే రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులం పెద్దమనిషి శాగంటి అంజయ్య, మాదిగ మహారాజుల కులం పెద్దమనిషి మల్లెపాక వెంకటయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కుంటపెల్లి సుధాకర్, గ్రామ ఉపసర్పంచ్ గండెల లలిత రాములు, మాజీ ఉపసర్పంచ్ తడకమల్ల నాగమల్లయ్య, గౌడ కులస్థుల పెద్ద మనిషి పొదిల రామ్మూర్తి, లంబాడ కులస్థుల పెద్దమనిషి జాటోత్ మేఘ్యా నాయక్, సాంక్రూ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండెల ఉపేందర్, శ్రీరాముల వారి భక్తులు శాగంటి శ్రీను, శాగంటి వీరభద్రయ్య, చిప్పలపెల్లి ముత్తయ్య, గండెల శ్రీనివాస్, వెంకన్న, దేవరాజు, వెంకటయ్య, మహేష్, శాగంటి రాజు, శాగంటి అంజయ్య, మల్లయ్య, పందిరి మధు, మల్లయ్య, వెంకన్న, అంజయ్య, సైదులు, శాగంటి వెంకన్న, వీరయ్య, రజిని కుమార్, సాగర్, వెంకన్న, రవి, సైదులు, నవీన్, దశరథ, మల్లెపాక సైదులు, వెంకన్న, యాకయ్య, ముత్తయ్య, గిరిబాబు, జలగం అనిల్, తడకమల్ల స్టాలిన్ కుమార్, వినయ్, చిప్పలపెల్లి బాలయ్య, సత్యనారాయణ, ఆలయ నిర్మాణ మేస్త్రి బొంకూరి నాగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాశిబుగ్గ కాశీ విశ్వేశ్వర స్వామి మహాశివరాత్రి పర్వదినం

**అక్షిత/ కాశిబుగ్గ వరంగల్ :** కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం కు విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వచ్చిన సందర్భంగా ధర్మకర్తలు లక్కి రెడ్డి పూర్ణిందర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు . అనంతరం వేదమంత్రాలతో పూజారులు శ్రీ కాశి విశ్వేశ్వర స్వామిని పూజించారు. ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. కొండా సురేఖ మాట్లాడుతూ మహాశివరాత్రి ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే మహత్తర పర్వదినమని, శివభక్తి ద్వారా మనసుకు ప్రశాంతత, జీవితానికి సరైన మార్గనిర్దేశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. శివుని అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ధర్మం, న్యాయం, సత్య మార్గంలో



నడవాలని ఈ పర్వదినం మనకు సందేశం ఇస్తుందని తెలిపారు. శివరాత్రి ఉపవాసాలు, జాగరణ, అభిషేకాలు, ప్రత్యేక పూజల ద్వారా భక్తులు ఆత్మశుద్ధి సాధిస్తారని, ఇది చెడు అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి ప్రేరణనిస్తుందని ఆయన పేర్కొన్నారు. శివలింగారాధన ద్వారా సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత పెరుగుతాయని అన్నారు.

మహాశివరాత్రి ఉపవాస పూజలు నిర్వహిస్తున్న భక్తులందరికీ ఆ శివయ్య ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శ్రేయస్సు వెల్లివిరియాలని కోరారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి నీళ్ళు జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలంతా భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ చేస్తూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని అన్నారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు , మీసాల ప్రకాశ్,రాజేష్ , రాంపెల్లి శ్రీనివాస్ చారి , మహేష్ , ధర్మకర్తలు కుసుమ సునీత అంబి సుహాసిని దేవి, సిలువేరురాజు, దాసి మధు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## శివనామ స్మరణతో మార్మోగిన పొనుగోడు శివాలయం





**గరిడేపల్లి అక్షత ప్రతినిధి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో శివాలయం తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు స్వామివారికి ప్రత్యేక అలంకరణ అభిషేకాలు పూజలు కొనసాగాయి. భక్తులు స్వామి వారిపై ఉన్న భక్తిని ఆటపాటలతో సునీత కచేరి బృందంతో ఆలయ పరిసరాలు సందడిగా నెలకొన్నాయి. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో పొనుగోడు గ్రామ సర్పంచ్ కటకం వేణు మరియు గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణ చేశారు

## మహాశివరాత్రి సందర్భంగా శివయ్యకు కిచ్చెన్న పూజలు





**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం పట్టణంలో శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో మహాశివుడిని దర్శించుకున్నారు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజరాజేశ్వరుడికి అభిషేకాలు చేసి పూజక్రతువు నిర్వహించారు. పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కేసీఆర్ ఆకాంక్షించారు. మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది.... యువతకు మంచి ఉద్యోగాలు రావాలని కోరుకున్నారు. రాజకీయాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు పెరగాలని బోళా శంకరుడిని వేడుకున్నారు లక్ష్మారెడ్డి.

అంతకు ముందు బాలాపూర్, సరూర్ నగర్, బడంగ్ పేట, మామిడిపల్లి, రావిర్యాల, మంకాల్, మహేశ్వరం, ఉప్పుగడ్డతండాల్లోని ఆలయాలను సందర్శించి మల్లికార్జున స్వామివారికి పూజలు చేశారు. వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.

## లింగాలలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల కేంద్రంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం రంగా రంగా వైభవంగా ముఖ్యఅతిథిగా సిబ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా శివ లీల జక్కి మాజీ సర్పంచ్ రాయవరం మల్లయ్య . శివాలయం అధ్యక్షులు కావేటి తరుణ్ . కార్యవర్గ సభ్యులు లోసరి రమేష్ . మోటా రమేష్ , పోలా అరుంధతి . తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని ఉపగడ్డ తండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ ఫ్లోర్ లిడార్, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, అక్కడికి వచ్చిన ప్రజలందరికీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సబితా ఇంద్రారెడ్డి అభిమానులు, బంజారా సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ దేవాలయంలో వారాహి డ్యాన్స్ అకాడమీ విద్యార్థుల నృత్య ప్రదర్శన



**కోదాడ అక్షిత ప్రతినిధి:** పట్టణానికి చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు మహా శివరాత్రి సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానంలో నాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. దేశంలో ఎక్కడ అయినా దేవస్థానంలలో ఉత్సవాలు జరిగిన కోదాడకు చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ వారికి ప్రత్యేక ఆహ్వానం అందించడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా వారాహి డ్యాన్స్ అకాడమీ మాస్టర్ మేకల వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పటికీ 5 రాష్ట్రాలలో నృత్య ప్రదర్శన అందించామని ఎంతో మంది ప్రముఖుల చేతుల మీదగా అవార్డులు మరియు సర్టిఫికెట్స్ కూడా మా అకాడమీ విద్యార్థులకు అందించామని అలాగే లింకా ఆఫ్ బుక్ లో కూడా పేరు నమోదు చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రణవి, హవీష్ణ, శ్రీ ధన్య, ఆరాధ్య, హర్షిని ప్రియ, వర్షిని, భూమిక, సంస్కృతి, శశి ప్రియ, సహస్ర దివ్య, పర్ణిక, హారిక, తనిష్క, సాత్విక్, నాగ సహస్ర కృష్ణ, లేక్షన తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ దంపతులు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,బబ్బూరి శివలింగం గౌడ్,బిఎల్ నారాయణ గౌడ్ దంపతులు,ప్రతి కంఠం శంతాన్ రాజు దంపతులు, లోడి శంకర్ గౌడ్ దంపతులు, లోడీ పరశురాములు, సూర్య, గర్దాసు లింగయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ పీఠంకై నువ్వా నేనా?

**సిద్దిపేట జిల్లాలో చైర్మన్ పదవికి పోటాపోటీ**

**చైర్మన్ అభ్యర్థి ఓటమి హుస్నాబాద్‌లో**

**చేర్యాలలో మాలనా... మాదిగనా.....?**

**దుబ్బాకలో సొంతకుంపటి పోరు....**

**మున్సిపల్ కార్యాలయానికి కేసీఆర్....**



**సిద్దిపేట, జిల్లా అక్షిత ప్రతినిధి :** జిల్లాలో 4 మున్సిపాలిటీలలో చైర్మన్ పదవికి నువ్వా నేనా అని సాగుతుంది. గజ్వేల్, దుబ్బాక బీసీ మహిళ, హుస్నాబాద్ ఎస్సీ జనరల్, చేర్యాల ఎస్సీ మహిళా రిజర్వేషన్స్ కేటాయించబడ్డాయి. హుస్నాబాద్ లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ వన్ సైడ్ మెజారిటీ సాధించింది. దాంతో ఆ పార్టీ కౌన్సిలర్లు తప్ప మిగతా 3 మున్సిపాలిటీల కౌన్సిలర్లు క్యాంపుకు వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు గెలుపొందడంతో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చైర్మన్ పదవుల కేటాయింపులపై తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిసింది.

**చైర్మన్ అభ్యర్థి ఓటమి...**

హుస్నాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా సిద్దిపేట గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కేడెం లింగమూర్తిని పార్టీలో ప్రకటించారు. కానీ ఎన్నికల ఫలితాలు ఆశలను తారుమారు చేశాయి. లింగమూర్తి ఓడిపోయారు. దాంతో ఎస్సీ సామాజిక వర్గం నుంచి గెలిచిన మహిళలకు చైర్మన్ పదవి దక్కే అవకాశం లభించింది. 20 వార్డులకు గాను 16 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలవగా 4 వార్డులు బిఆర్ఎస్ పార్టీ గెలిచింది. రాజకీయ ప్రస్థానం ప్రారంభమైనప్పటి నుండి కాంగ్రెస్ లో కొనసాగుతూ పలుమార్లు కౌన్సిలర్ గా ఓటమి చెందిన బూరుగు లత కృష్ణస్వామికి, ఓసారి కౌన్సిలర్ గా పని చేసిన దండి లక్ష్మి కొమురయ్యకు మధ్య చైర్మన్ పోటీ తీవ్రతరంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే సావుల మంజుల కూడా చైర్మన్ పదవిని ఆశిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు ఎవరికి ఉంటే వారే హుస్నాబాద్ చైర్మన్ అవుతారని చర్చ జరుగుతుంది. ఇద్దరు అభ్యర్థుల మధ్య పోటీని వారే నిర్ణయించుకోవాలని లేదంటే తాను సూచించిన వారికి చైర్మన్ పదవి ఇవ్వాల్సి వస్తుందంటూ బహిరంగంగానే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించినట్లు తెలిసింది.

**చేర్యాలలో మాలనా... మాదిగనా!**

చేర్యాల మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 7 వార్డులు బిఆర్ఎస్, 5 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. బిఆర్ఎస్ పార్టీలో ఇద్దరు ఎస్సీ మహిళలు గెలుపొందారు. ముత్యాల అరుణ ఇదివరకు చేర్యాల సర్పంచిగా కొనసాగారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఆమె పోటీ చేయలేదు ఈసారి అవకాశం రావడంతో పోటీ చేసి గెలుపొందారు. కమలాపురం గీతాంజలి రాజకీయ ప్రవేశం చేసి మొదటిసారి కౌన్సిలర్ గా గెలిచారు. అయితే ముత్యాల అరుణ ఇదివరకు సర్పంచ్ గా కొనసాగారని ఇప్పుడు మాల వర్గానికి చెందిన గీతాంజలి కి చైర్మన్ అవకాశం ఇవ్వాలంటూ ఆ వర్గం రాజకీయ నాయకులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. చేర్యాల మున్సిపాలిటీ చైర్మన్ పదవి మాదిగ వర్సెస్ మాల కోణంలో పోటీ కొనసాగుతుంది.

**దుబ్బాకలో సొంతకుంపటి పోరు....**

11 మంది గెలిచిన బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ పదవి దక్కించుకుంటుంది. ఇద్దరు ఇండిపెండెంట్ కౌన్సిలర్లను బిఆర్ఎస్ పార్టీ చేర్చుకోవడంతో ఆ పార్టీకి పూర్తి మెజార్టీ లభించింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ 4, బిజెపి ఇద్దరు చొప్పున గెలిచారు. బిఆర్ఎస్ పార్టీలోనే సొంతకుంపటి ఏర్పడి చైర్మన్ పదవికి భలే డిమాండ్ పలుకుతుందని తీవ్రంగా చర్చ జరుగుతుంది. బండి శ్రీలేఖ, శ్రీరామ్ సంగీతల మధ్య చైర్మన్ పీఠం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు... ఎమ్మెల్యే హరీష్ రావు ఆశీస్సులు ఎవరిపై ఉంటే వారే చైర్మన్ అవుతారని చర్చ నడుస్తుంది.

**మున్సిపల్ కార్యాలయానికి కేసీఆర్..**

సోమవారం గజ్వేల్ మున్సిపాలిటీకి మాజీ సీఎం కేసీఆర్ రానున్నారు. మున్సిపల్ చైర్మన్ పదవికి ఎక్స్ అఫీషియో ఓట్లు తప్పనిసరి కావడంతో ఆయన ఓటుతో మద్దతు తెలిపేందుకు మున్సిపల్ కార్యాలయానికి వస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. 20 వార్డులకు గాను బిఆర్ఎస్ 11, కాంగ్రెస్ 7, బిజెపి 1, ఇండిపెండెంట్ ఒకరు చొప్పున గెలుపొందారు. అయితే కాంగ్రెస్ కూడా ఇక్కడ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని తెలిసింది. గెలిచిన కౌన్సిలర్లు అందరూ క్యాంపుకు వెళ్ళగా కాంగ్రెస్ పరోక్షంగా ప్రయత్నాలు కొనసాగిస్తుందని అందుకే రంగంలోకి కేసిఆర్ వస్తున్నట్లు సమాచారం. ముంపు గ్రామాల కౌన్సిలర్ కి చైర్మన్ పదవి ఇవ్వాలంటూ ఆ గ్రామాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అన్ని సమస్యలను సద్దుమణిగించాలంటే కెసిఆర్ ప్రత్యక్షంగా కనబడాలని పార్టీ ముఖ్యులు నిర్ణయించినట్లు తెలిసింది. ఇద్దరి మధ్యనే చైర్మన్ పదవికి పోటీ కొనసాగుతుంది.

## మహాశివరాత్రి సందర్భంగా గట్టుపల్లి వీరంజనేయ స్వామివారిని దర్శించుకున్న సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిదిలలోని సుప్రసిద్ధ గట్టుపల్లి వీరంజనేయ స్వామివారి దేవస్థానంలో మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో



తనయుడు యువనాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ. అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే మహా శివరాత్రి పండుగ శుభసందర్బంగా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ చైర్మన్ పదవిపై ఉత్కంఠ

**వైస్ చైర్మన్ ఎంపికపై అదే పరిస్థితి**

**చైర్మన్ బరిలో ఐదుగురు ఆశావాహులు**

**కౌన్సిలర్ల అభిప్రాయాలు తెలుసుకున్న మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి**

**పార్టీ సీనియర్లకా, అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించినవారికా**





**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకున్నప్పటికీ చైర్మన్ పదవికి పోటీ ఉండటంతో ఎంపిక ప్రక్రియ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతికి తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు... నామినేషన్ వేసే క్రమంలో చైర్మన్ అభ్యర్థుల ప్రకటించకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు.. చైర్మన్ ఆశావులందరకు కౌన్సిలర్ గా పోటీచేేందుకు అవకాశం ఇవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.. అయితే చైర్మన్ బరిలో ఉన్న ఐదుగురు కాంగ్రెస్ అభ్యర్థులు విజయ సాధించడంతో ఎవరికీ చైర్మన్ పదవి దక్కుతుందో దాని అంశంపై ఉత్కంఠ నెలకొన్నది.. ఈ ఉత్కంఠను అధిగమించి చైర్మన్ ఎంపిక చేసేందుకు అధినాయకుడు కౌంటింగ్ హాల్ నుంచి నేరుగా హైదరాబాద్ క్యాంపుకు తరలించే ఏర్పాటు చేశారు.. చైర్మన్ బరిలో ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు, పారా సత్యవతి సీతయ్య, దేవరపల్లి మల్లీశ్వరి గుండప్పనేని పద్మావతి నాగేశ్వరరావు తోపాటు మైనారిటీ అభ్యర్థిని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుమార్తె ఎస్కే నేహా పోటీలో ఉన్నారు.. ఎవరికివారు తమకే చైర్మన్ పదవి కావాలని పట్టు పడుతుండడంతో నిర్ణయం తీసుకోవడంలో మంత్రి ఉత్తమ్ కు సవాలుగా మారింది.. నామినేషన్ కు ముందే చైర్మన్ అభ్యర్థిని ప్రకటిస్తే దుష్పరిణామాలు సంభవిస్తాయనే ఆలోచనతోనే చైర్మన్ ఆశావాలను పోటీలకు దింపినట్టు తెలుస్తుంది.. క్యాంపులో శనివారం కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఎవరి అభ్యర్థిత్వం ఖరారు చేసినప్పటికీ అందరూ ఆమోదించాలని పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. దీంతోపాటు ఒక్కొక్కరిని విడివిడిగా కలసి సీల్ కవర్లో ఎవరి పేరు ఉంటే వారిని ఆమోదించాలన్న అంశాన్ని కౌన్సిలర్లు అందరూ సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తుంది.. అధిష్టాన నిర్ణయాన్ని కట్టబడి ఉంటామని స్పష్టం చేసినట్టు తెలుస్తుంది.. అయినప్పటికీ చైర్మన్ వైస్ చైర్మన్ ల పేర్లను ఇప్పటివరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తన అనుచరుల వద్ద లీక్ చేయకపోవడం గమనార్హం.... అయితే ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకొని చైర్మన్ పదవిని ఖరారు చేస్తారు ఇప్పటివరకు అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని, పార్టీలో సీనియారిటీగా.. లేక అసెంబ్లీ ఎన్నికల్లో పద్మావతి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషిచేసిన సీనియర్ నాయకుకుడికా, చివరి నిమిషంలో పోటీ చేయించిన పార్టీ విధేయులకా, సామాజిక సమీకరణల ను పరిగణలోకి తీసుకుంటారా అనే అంశం వెయ్యి డాలర్ల ప్రశ్నగా మిగిలిందని చెప్పవచ్చు... ఒకరు రెండు సంవత్సరాలు మరొకరు మూడు సంవత్సరాలనే చర్చ కూడా జరుగుతుంది...... సోమవారం జరగనున్న చైర్మన్ ఎంపిక ప్రక్రియలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని విప్ జారీ చేసిన విషయం కూడా తెలిసిందే... ఇక వైస్ చైర్మన్ ఎంపికలో కూడా కొంత ఉత్కంఠ ఉందని చెప్పవచ్చు.. చైర్మన్ బలమైన సామాజిక వర్గానికి కట్టబెడితే వైస్ చైర్మన్ గిరి బలహీన వర్గాల సామాజిక వర్గానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు మంత్రి సుముఖంగా ఉన్నట్టు తెలుస్తుంది.. బలహీన వర్గాలకు చెందిన సామాజిక వర్గాలలో ఒకరిద్దరూ ఉన్నత చదువులు చదివిన మహిళలు ఉండటం కొంత కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు... ఒకవేళ సీనియర్ నాయకులకు అనివార్యమైన పరిస్థితిలో చైర్మన్ దక్కకపోతే భవిష్యత్తులో నామినేటెడ్ పోస్టులలో భర్తీ చేసి వారి అసంతృప్తిని చల్లబరిచే అవకాశ కూడా లేకపోలేదు అంటున్నారు.. ఏది ఏమైనప్పటికీ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక అంశంపై నేడు కోదాడ మున్సిపాలిటీలో నిర్వహించనున్న సమావేశ మందిరంలో తేలాల్సిందే.

# కొంపల్లి బిజెపి పార్టీలో భారీ చేరికలు..

**కొంపల్లిలో జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయాలి..**

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్..**





**మేడ్చల్, అక్షిత బ్యూరో:** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా, స్థానిక అధ్యక్షులు పెద్దబుద్ధుల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో నిన్న ఏ ఎం ఆర్ గార్డెన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొంపల్లి పట్టణ పరిధిలోని కులసంఘల నాయకులు,విద్యావంతులు, స్థానిక యువకులు మరియు మహిళలు భారీ స్థాయిలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా,నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలకు సతీష్ సాగర్ ఆహ్వానం పలికారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ బీజేపీ గెలవని రోజు కొంపల్లి లో గెలిచిన చరిత్ర ఉంది. అదే పరంపర కొనసాగించేలా చూడాలని కోరారు. ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటు వారికి విశ్వాసం నింపే నాయకత్వం కొంపల్లిలో ఉంది. మోదీ ఎక్కడ అలవి కానీ హామీలు ఇవ్వకుండానే మూడో సారి కూడా ప్రధాని చేశారు. వారిపై ఎలాంటి విశ్వాసం ఉందో అది మనము కూడా దక్కించుకోవాలని సూచించారు.జిల్లా కన్వీనర్ డా.ఎస్.మల్లారెడ్డి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఏ డివిజన్ చేయనటువంటి కార్యక్రమాలు ఈ కొంపల్లి జరుగుతున్నవి. ఇదే ఉత్తేజాన్ని కొనసాగిస్తూ వచ్చే జిహెచ్ఎంసి ప్రతి సీటు ముఖ్యంగా భావించి అందరం కలిసి పనిచేసి కొంపల్లి మరియు దూలపల్లి డివిజన్లలో కాషాయ జెండా ఎగరవేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర చారి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జనార్దన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు అశోక్, గిరిజన మోర్చ ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, కొంపల్లి పట్టణ నాయకులు నరసింహా, చక్రధర్, నర్సింగ్ రావు, మాధురి, దుర్గా, ఆశ, భారతి, మహేందర్ సాగర్, శ్రీకాంత్, మురళి కృష్ణ, మహేశ్వర్ రెడ్డి, సూర్య ప్రకాష్, ఆకుల శ్రీను, పరమేశ్వర్ బిరాదర్, శ్రీనివాస్ రాజు, సాయి బాబు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుమడ్లలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు



**చిట్యాల, అక్షిత న్యూస్:** ఉరుమడ్ల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం లో మహా శివరాత్రి ఉత్సవాలను నల్గొండ మాజీ డిసిసి అధ్యక్షులు సుంకరి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేనీదర్ రెడ్డి హాజరై అనంతరం సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసి ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమమం లో , ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ శ్రీ సాగర్ల భాను శ్రీ భిక్షం గారు, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, మాజీ జెడ్పిటీసీ సుంకరి దనమ్మ యాదగిరి ,మాజీ ఎంపిటీసి పోలగోని స్వామి,పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం, తాళ్ళవెల్లానీల మాజీ సర్పంచ్ జనగానీ రవీందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుత్తా వెంకట్ రామ్ రెడ్డి ,సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరి వెంకన్న, వార్డు సభ్యులు గంగాపురనీ రాము,ఎలిమినేటి హరీ ప్రసాద్ రెడ్డి,పాకాల దినేష్,మర్రి రమేష్,అనంతుల శంకర్, గుత్తా రవీందర్ రెడ్డి, సుంకరి శేఖర్, సుంకరి శ్రీను, సుంకరి అశోక్, సుంకరి యాదయ్య, మాధగొని దేవయ్య, గంగాపురనీ లక్ష్మణ్, ఉయ్యాల మల్లేష్, సుంకరి మురళి,సుంకరి ఉపేందర్ గ్రామ ప్రజలు మరియు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ చౌడి పాత శివాలయంలో కేఎల్ఆర్, డిబిఆర్ ప్రత్యేక పూజలు



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్ నగర్ డివిజన్, చౌడి పాత శివాలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కే ఎల్ ఆర్ ) మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ( డిబిఆర్ ) పాల్గొని శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమశివుడిని ప్రార్థించారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్, శివ ప్రసాద్, జంగారెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, కళ్యాణ్, రంజిత్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఆదివారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శామీర్ పేట మండలం, మూడు చింతలపల్లి మండలం లోని శివాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. మండల కేంద్రం శామీర్ పేట శ్రీభవానిరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రధానర్చకులు గడియారం మురళిధరశర్మ ఆధ్వర్యంలో ఐదుగురు వేదబ్రహ్మణుల మంత్రోచరణల మధ్య స్వామివారికి ఉదయం నుంచి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం స్వామివారి అలంకరణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదం వితరణ చేశారు.



ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఆలయం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు పోలీసు బందోబస్తు చేపట్టారు. సాయంత్రం 4 గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకుని ఉపవాస దీక్షలను విరమించారు. రాత్రి 8 గంటలకు శ్రీభవానిరామలింగేశ్వర స్వామి కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య నిర్వహించారు. రాత్రి జవహర్ నగర్ కు చెందిన సదాచారి భజన బృందం భజనలు చేయగా భక్తులు జాగరణ చేశారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని తుర్కపల్లి, అలియాబాద్, లాల్ గడి మలక్ పేట, పొన్నాల్, బొమ్మరాశిపేట, తూంకుంట, దేవరయాంజాల్, తూంకుంటలోని శ్రీగాయత్రి మహాక్షేత్రంలోని ఉమామహేశ్వర స్వామికి ఆలయ వ్యస్థాపకులు డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, మూడు చింతలపల్లి, ఉద్దమర్రి, కేశవరం, కొల్తూర్ లతోపాటు ఆయా గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేపట్టి ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెల్లి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. సాయంత్రం శివయ్యను దర్శించుకుని ఉపవాస దీక్షను విరమించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆయా గ్రామాలలో ఆలయాల వద్ద బారులు తీరి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జగరణలో భాగంగా భక్తులు భజనలు చేశారు.

## రాష్ట్ర సలహాదారుడు ఏం నరేందర్ రెడ్డిని, కలిసిన గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర సీఎం సలహాదారుడు ఎం నరేందర్ రెడ్డిని  డోర్నకల్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్  ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని గంగారం గ్రామ సర్పంచ్ తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్ ఎం మోహన్, రవి ఎం భాస్కర్,ఎం శ్రీనివాస్, ఎం రమేష్, ఎం లాలు, ఎం నరేందర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచిత టెంటు హౌస్ సామాగ్రి బహుకరణ



**ఆత్మకూర్(ఏం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని సింగారం గ్రామంలో ఎస్సీ కాలనీవాసులకు బిఆర్ఎస్ నాయకులు సప్పిడి ఝాన్సీ పురుషోత్తం రెడ్డి ఆదివారం రోజున 2 లక్షల విలువ చేసే టెంట్ హౌస్ ను అందజేశారు. ఈ సందర్భంగా దాత ఝాన్సీ పురుషోత్తం రెడ్డిని ఎస్సీ కాలనీవాసులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వల్లాల రాములు,శ్రీహరి,వెంకట్ రెడ్డి,చంద్రయ్య,శ్రీరాములు,సిద్దులు,పాల సంఘం చైర్మన్ బిక్షపతి,ఎస్సీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కులం కన్నా ఆత్మవిశ్వాసమే గొప్పది..

**7వ వార్డు నూతన కౌన్సిలర్ బండల వెంకటమ్మ వెంకటస్వామి**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మున్సిపాలిటీలో నాకు 7వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి అవకాశం ఇచ్చినటువంటి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన కౌన్సిలర్ బండల వెంకటమ్మ వెంకటస్వామి.

అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కొల్లాపూర్ మున్సిపాలిటీలో జరిగినటువంటి ఎన్నికల్లో ఏడవ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మండల వెంకటమ్మ వెంకటస్వామి గారు పోటీ చేసి 87 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన శుభ సందర్భంగా వాడు ప్రజలందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు ధన్యవాదములు ఒక ప్రకటణలో తెలిపారు. రాబోయే రోజుల్లో వాడు అభివృద్ధి కోసం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీరు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని రాబోయే రోజుల్లో మన వార్డు అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి40 వ కళ్యాణ మహోత్సవం





**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:** మహాశివరాత్రి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం జగద్గిరిగుట్ట లో ఆలయ అధ్యక్షులు  గండి రాజు యాదవ్ ఆధ్వర్యంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి,యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాముల యాదవ్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్,జగద్గిరిగుట్ట సీఐ.వెంకటేశం,ఎస్సై అప్పారావు, మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ జె.కె శేఖర్ యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ఆలయ అధ్యక్షులు గండి రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్,ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్,సాయికిరణ్ యాదవ్, మోతే కృష్ణ,యాదవ్ కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్,కూర్మయ్య యాదవ్,సమ్మయ్య యాదవ్,కుమార్ యాదవ్,యాదవ సంఘం సభ్యులు,భక్తులు, చుట్టుపక్కల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టపై ముళ్లపొదల తొలగింపు

**పంచాయతీ అభివృద్ధికి కృషి**



**మక్తల్, అక్షిత ప్రతినిధి:**  నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల పరిధిలోని పెద్దపోర్ల గ్రామంలో ఎంపీ డీకే అరుణ కేంద్ర నిధులే కాక రాష్ట్ర ప్రభుత్వాల నిధులు తీసుకొచ్చి మన గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపోర్ల సర్పంచ్ బోయిన్ పల్లి కాశమ్మ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపోర్ల ప్రధాన చెరువుకట్టపై ముళ్లపొదలు తొలగించే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడుతానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడంతో పాటు గ్రామంలో డ్రైనేజీ సిసిరోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఎంపీ డీకే అరుణ సహకారంతో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు వివిధ అభివృద్ధి పనులు చేపడుతానని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవచేస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలుచేసి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. పెద్దపోర్ల గ్రామంలోని ప్రధాన చెరువు కట్టపై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండగా ప్రజలకు అనుకూలంగా మారిందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొల్లూరు మాధవి,మాజీ సర్పంచ్ రవికుమార్ వార్డు సభ్యులు బోయిన్పల్లి రమేష్, గ్రామస్తులు వెంకటేష్ నరేష్ కుమార్ వెంకటయ్య సంటి రాము గుంతలు కురుమయ్య సంటి రవి ఆనంద్ నర్వసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.